# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ సోమవారం, 16 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 325 పేజీలు 08 వెల : 6/-


## ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా

# ఆధునిక విద్యాబోధన..

### సీఎం సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో స్వచ్ఛంద సంస్థల ఒప్పందాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతికతో కూడిన ఆధునిక విద్యాబోధనను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతు ంది. దానిలో భాగంగా ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షం లో విద్యారంగంలో స్వచ్ఛందంగా విశేష సేవలు అందిస్తున్న సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థలతో విద్యాశాఖ ఈ ఒప్పందాలు చేసుకుంటుందని తెలిపారు. నందన్ నీలేకని నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్‌పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తున్న పైజామ్ పౌండేషన్, సఫీనా హుస్సేన్ అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థలు ప్రభుత్వంతో ఈ ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తుంది. నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్‌స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేథ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌తో 540 పాఠశాలల్లో పని చేస్తుంది. దశలవారీగా 33 జిల్లాల పరిధిలో 5 వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరిస్తుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతో పాటు, మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది. ఈ ఒప్పంద కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్, విద్యాశాఖ స్పెషల్ సెక్రటరీ హరిత, ఏక్‌స్టెప్ ఫౌండేషన్ సీఈవో జగదీశ్‌బాబు, ప్రజ్వల ఫౌండేషన్ చీఫ్ డాక్టర్ సునీతా కృష్ణన్, ఫిజిక్స్ వాలా కో-ఫౌండర్ ప్రతీక్ మహేశ్వరి, ఖాన్ అకాడమీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ స్వాతి వాసుదేవన్, పైజామ్ పౌండేషన్ ఫౌండర్ షోయబ్‌దార్, ఎడ్యుకేట్ గర్ల్స్ సీఇఓ గాయత్రి నాయిర్ లోబో తదితరులు పాల్గొన్నారు.





## నిర్దేశించిన గడువులోగా

# భూ సమస్యల పరిష్కారం

### 7,578 రెవెన్యూ సదస్సుల్లో 4.61 లక్షల దరఖాస్తులు స్వీకరణ

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను నిర్ధేశించిన గడువులోగా పరిష్కరించాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణపై అధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల మూడు నుంచి హైదరాబాద్ జిల్లా మినహా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 561 మండలాల్లో 7,578 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్టు వెల్లడించారు. ఈ సదస్సుల్లో 4.61 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈసదస్సులు ఈ నెల 20 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 15నాటికి అన్ని భూ సమస్యలను పరిష్కరించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందనీ, ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పనిచేయాలని ఆదేశించారు. గత పదేండ్ల కాలంలో భూ సమస్యలకు సంబంధించి రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని వివరించారు. ధరణి చట్టం వచ్చాక తమ ప్రమేయం లేకుండానే రైతులు భూ సమస్యల్లో చిక్కుకున్నారని గుర్తు చేశారు. సమస్యలను పరిష్కరించాల్సిన రెవెన్యూ యంత్రాంగం ధరణి కారణంగా ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని తెలిపారు. ప్రతిదానికి కోర్టు మెట్లు ఎక్కడమేతప్ప రైతుకు మరోదారి లేకుండా పోయిందన్నారు.



## నేడు సచివాలయంలో

# మంత్రివర్గం భేటీ..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరగనుంది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మంత్రి సీతక్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సోమవారం జరిగే మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌పై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే కేబినెట్ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించే అవకాశం ఉంది. రైతులకు రైతు భరోసా నిధుల విడుదలపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు చెబుతున్నారు. వీటితో పాటు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మరో గ్యారెంటీ అమలుకు కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉందని విశ్వసనీయ సమాచారం. కాగా ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవుతుందని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా ఆదివారం ప్రకటించారు. సోమవారం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని, తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. స్థానిక ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందని, కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పొంగులేటి సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ముందుకెళ్లాలని చెప్పారు. గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామన్నారు. వారం రోజుల్లో 'రైతు భరోసా', సన్నాలకు బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నేతలదేనని చెప్పారు. రైతు భరోసా చెల్లింపులకు సిద్ధం : రైతు భరోసా చెల్లింపులకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. అందుకు అవసరమైన నిధులను ఆర్థిక శాఖ సిద్ధం చేస్తోంది. త్వరలోనే రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ మేరకు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసేందుకు కసరత్తు చేపట్టింది. ఇటీవల జరిగిన వ్యవసాయ శాఖ సమీక్ష, మంత్రిమండలి సమావేశాల్లో రైతు భరోసా సాయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. ఆర్థిక శాఖ అంచనాలను రూపొందించి సీఎంకు నివేదించగా, నిధుల విడుదలకు ఆయన ఆమోదించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేసేందుకు లబ్ధిదారుల జాబితాను వ్యవసాయ శాఖ సిద్ధం చేస్తోంది.

మిగతా 8లో..

## భువనగిరి అంబేద్కర్ చౌరస్తా జంక్షన్ ఏర్పాటులో

# మున్సిపల్ అధికారులు వైఫల్యం?

- పడకేసిన రూ.29 కోట్ల ప్రభుత్వ నిధులతో భువనగిరి 100 ఫీట్ల ప్రధాన రహదారి వెడల్పు
- ప్రభుత్వ అధికారుల అలసత్వంతో పడకేసిన అభివృద్ధి పనులు
- రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలతో ఇరుకు ఇరుకుగా మారిన ప్రధాన రహదారి రోడ్లు
- ప్రమాద ఘటికలు మ్రోగతున్న వినాయక చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్ చౌరస్తా,జగ్ దేవ్ పూర్ రోడ్డు చౌరస్తా, ఏరియా ఆసుపత్రి చౌరస్తా?
- రహదారులలో కనిపించని ట్రాఫిక్ పోలీసులు ఇష్టానుసారంగా నడుపుతున్న వాహన చోదకులు
- ప్రభుత్వం రూపొందించిన ప్లాన్ ప్రకారం జంక్షన్ల నిర్మాణాలు చేపట్టి ప్రజల ప్రాణాలు రక్షించాలి
- దళిత సంఘాల డిమాండ్





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

చారిత్రాత్మక భువనగిరి మున్సిపాలిటీ పట్టణాన్ని సుందరీకరణ చేయడంలో భాగంగా 2023లో అప్పటి ప్రభుత్వం రూ.29 కోట్ల ప్రభుత్వ నిధులతో ప్రధాన రోడ్ల వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా వినాయక చౌరస్తా నుండి (నల్గొండ రోడ్డు) లో కలిగిన బ్రహ్మంగారి గుడి వరకు 80 ఫీట్ల రోడ్డు వెడల్పు కార్యక్రమాలతో పాటు కిసాన్ నగర్ నుండి హుస్సేనాబాద్ వరకు 40 ఫీట్ల రోడ్డు విస్తరణ కార్యక్రమాలను 2023లో చేపట్టింది. ఈ మేరకు ప్రధాన రోడ్లపై ఉన్న వ్యాపార సముదాయాలు గృహ సముదాయాలు వారికి వారే ఇరువైపులా 50-50 ఫీట్ల రోడ్డు వదిలేసి వారి వారి బాణాలను పోల్చివేసుకుని సంవత్సరంతో పాటు తమ ఆదాయాన్ని కోల్పో ఈ వంద ఫీట్ల రోడ్డు నిర్మించమని పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు అనుమతించారు. అంతేగాక 72 ఫీట్ల సర్కిల్ విస్తీర్ణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జంక్షన్ సర్కిల్ ను ఏర్పాటు చేయడమే గాక, ఆర్టీసీ బస్టాండ్ చౌరస్తా, జగ్జీవన్ రామ్ చౌరస్తా, ఏరియా ఆసుపత్రి చౌరస్తాలలో పెరిగిపోతున్న ట్రాఫిక్ నియంత్రణ చేసేందుకు జంక్షన్ల ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం నిర్వహించింది. ఈ అభివృద్ధి పనులకు కావలసిన అభివృద్ధి పనులకు అప్పటి ప్రభుత్వం మున్సిపల్ అధికారుల ద్వారా చేపట్టాల్సిన రోడ్డు వెడల్పు నిధులను పంచాయతీరాజ్ శాఖ, సమీకృత వేశా మార్కెటింగ్ శాఖ, రోడ్డు బాణాల శాఖ అధికారుల ద్వారా చేపట్టేందుకు నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. కాగా మున్సిపల్ అధికారులు సంబంధిత అధికారుల తో చేపట్టాల్సిన భువనగిరి రహదారి వెడల్పు కార్యక్రమాలు నేటికీ గుడ్డి ఎద్దు చేన్లో పడిన తరహాలో ముందుకు సాగకుండా ఎక్కడికక్కడే ఆగిపోవడంతో వద్ద ఫీట్ల రోడ్లన్నీ నలభై ఫీట్ల రోడ్డుగా మారియ్యాయి. భువనగిరి పట్టణానికి గుర్తింపు తెచ్చే బిఆర్ అంబేద్కర్ వినాయక చౌరస్తా జంక్షన్ ఏర్పాటు పనులు చేపట్టి ట్రాఫిక్ నియంత్రణ చేయాలని అంబేద్కర్ సంఘాలు, వివిధ దళిత సంఘాలు అధికారులతో, ఎమ్మెల్యే, ఎంపీ తో గతంలో వినతి పత్రాల ద్వారా నాయకులను కోరారు.అంతేగాక బిఆర్ అంబేద్కర్ ప్రభుత్వ భారతీయ న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, సంఘసంస్కర్త, అంటరానితనాల నిర్మూలనకోసం కృషి చేసిన మహానుభావుడు, మొట్టమొదటి స్వతంత్ర భారతదేశ కేంద్ర న్యాయ శాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి, భారతరత్న బిఆర్ అంబేద్కర్, జయంతి వర్ధంతి సందర్భాలలో భువనగిరి పట్టణ ప్రధాన వినాయక రహదారిలో కలిగివున్న ఆయన కాస్య విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు ఆయన వర్ధంతి జయంతి సందర్భాలలో పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నారు తప్ప 2023 నుండి జంక్షన్ ఏర్పాటు విషయంలో పట్టించుకోకపోవడం పట్ల దళిత సంఘాలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అంతేగాక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన సంఘం కన్వీనర్స్ బర్రె సుదర్శన్, సీనియర్ న్యాయవాది నగరం ఆంజనేయులు తేదీ 03/01/2023 లో జిల్లా కలెక్టర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి కు విజ్ఞప్తి పత్రాలు అందజేసి, జంక్షన్ నిర్మాణాల ఏర్పాట్లకు హామీలు పొందారు. కానీ నేటి వరకు హామీలు హామీలుగానే ఉండిపోవటంతో

మిగతా 7లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 16-06-2025



## విష్ ఫర్టిలిటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇందల్వాయి మండలం తిరుమనపల్లి గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ లో విష్ ఫర్టిలిటీ డాక్టర్ కిరణ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరం, సంతానం లేని వారికి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 60 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరానికి హాజరైన అందరికీ డాక్టర్ కిరణ వైద్య సలహాలు అందించి ఉచితంగా

## యువత, మహిళలకు తెలంగాణ జాగృతి రాజకీయ శిక్షణా వేదిక



**యువత రాజకీయాల్లోకి వస్తే స్వచ్ఛమైన రాజకీయాలకు నాంది పడుతుంది**

**ప్రశ్నించే తత్వం మనతో ఆగవద్దు, ముందు తరాలకూ ప్రశ్నించేతత్వాన్ని నేర్పించాలి**

**తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నాయకత్వ శిక్షణా కార్యక్రమాలు**

**"లీడర్" పోస్టర్ ను ఆవిష్కరించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



యువత, విద్యార్థులు, మహిళలకు తెలంగాణ జాగృతి ఒక రాజకీయ శిక్షణ వేదికగా మారబోతుందని, రాజకీయ నేపథ్యంలో లేని వారికి తెలంగాణ జాగృతి ఒక వేదిక అని ఆ సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యువత రాజకీయాల్లోకి వస్తే స్వచ్ఛమైన రాజకీయాలకు నాంది పడుతుందని తెలిపారు.తెలంగాణ గడ్డ అంటే ప్రశ్నించేతత్వం గల గడ్డ అని,ప్రశ్నించేతత్వం మనతో ఆగవద్దని, ముందు తరాలకు కూడా ప్రశ్నించేతత్వాన్ని నేర్పించాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకు ఉద్యమిస్తామని ప్రకటించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో "లీడర్" పేరిట నిర్వహించబోయే రాజకీయ శిక్షణా తరగతుల పోస్టర్ ను ఆదివారం తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ నెల మూడు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ప్రకటించారు. జూలైలో హైదరాబాద్ లో శిక్షణా తరగతులు ప్రారంభించి ఆగస్టు నుంచి జిల్లాల్లో ప్రతీ నెల నిర్వహిస్తామని వివరించారు. ప్రజాస్వామ్యం పై ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరు, ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, యువత శిక్షణా తరగతుల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ మొదలుకొని ఎమ్మెల్యే, ఎంపీ వంటి ప్రజాప్రతినిధుల విధులు,పరిధి,పరిమితులు అందరికి తెలియాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించడం,వాటిని పరిష్కరించడం, అభివృద్ధికి నిధులు సాధించడం వంటి అంశాలపై శిక్షణ ఉంటుందని వివరించారు. ప్రజాసేవ చేయాలన్న సంకల్పం ఉంటే అన్ని దారులు ప్రజాసంక్షేమం వైపు వెళ్తాయని అభిప్రాయపడ్డారు. యువతను, మహిళలను, తెలంగాణ వాదాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రతీ ఒక్క నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నామని గుర్తు చేశారు. తాము చేస్తున్న పోరాటాలన్నింటికీ ఫలితం వచ్చే రోజు వచ్చిందని చెప్పారు. మహిళా రిజర్వేషన్ల చట్టం వచ్చినందున రాబోయే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో 33 శాతం మహిళ అభ్యర్థుల నాయకులు కావాల్సిన అవసరం ఉంటుందని, డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో అసెంబ్లీ 153కి పెరుగుతాయని, లోక్ సభ సీట్లు కూడా పెరుగుతాయని, కాబట్టి మనం నాయకులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రాజకీయ నిర్ణయాలు జరిగే చోట మన అభిప్రాయాలు ఉండాలని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంలో తెలంగాణ జాగృతి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.మరోవైపు,తెలంగాణ జాగృతిలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు, మహిళలు చేరారు. వరంగల్, హన్మకొండకు చెందిన విద్యార్థులు, యువత, హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి, ముక్కపల్లి భారతి నాయకత్వంలో అంబర్ పేట ప్రాంతాలకు చెందిన మహిళలకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు.

## బోధన్ లో ఘనంగా బోనాలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ద్యాకం కాలనీలో ఆదివారం మున్నూరు కాపు కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. మహిళలు బోనాలతో తరలివెళ్లి మహాలక్ష్మి అమ్మవారికి సమర్పించి పూజలు నిర్వహించారు.పాడి పంటలు సంవృద్ధిగా పండలని మొక్కుకున్నారు.

## టైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా అజ్మత్ ఖాన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా టైక్వాండో అసోసియేషన్ అధ్యక్షునిగా జిల్లా కేంద్రానికి చెందిన మహమ్మద్ అజ్మత్ ఖాన్ ఎన్నికయ్యారు. టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర సంఘం జనరల్ సెక్రెటరీ మీర్ వాహజ్ అలీ ఈ ఎన్నికలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గానికి నియామక పత్రాన్ని అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. అదేవిధంగా నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి వహాజ్ అలీని ఘనంగా సత్కరించారు. ఈ ఎన్నికలకు ఎన్నికల ఫుట్బాల్ కోచ్ గొట్టిపాటి నాగరాజు, ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ గా అబ్దుల్ ఉమర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు గొట్టిపాటి వెంకటేశ్వరరావు, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సి. ఎస్. జయపాల్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా నూతన కార్యవర్గం అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గంలో చైర్మన్ గా డాక్టర్ రమేష్ పవార్, అధ్యక్షునిగా మహమ్మద్ అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా వినోద్ నాయక్, కోశాధికారిగా వినోద్, ఉపాధ్యక్షులుగా వాగ్మారే సుభాష్, శ్యామ్, మంజునాథ్, వినోద్ రెడ్డి, రాము, సంయుక్త కార్యదర్శులుగా మీసాల ప్రశాంత్ కుమార్, నీరగొండ బుచ్చన్న, మురళి, వినోద్, ప్రవీణ్, సంతోష్ లను నూతన కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే పూర్తి కార్యవర్గాన్ని త్వరలో నియమిస్తానని అధ్యక్షుడు అజ్మత్ ఖాన్ వెల్లడించారు.

## ఘనంగా బీరప్ప ఆలయ శిఖర పూజలు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో కుర్మా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ బీరప్ప ఆలయ శిఖరానికి ఆదివారం నవ ధాన్యాలతో,మహిళలు మంగళ హారతులతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సిరిగిరి రామ్,కార్యదర్శి సిరిగిరి గౌర్ గొండ, సిరిగిరి అశోక్ ,సభ్యులు నాగ్ గొండా,శ్రీనివాస్,సాయి గొండ,పీరు గొండ,పర్బు గొండ, మాధవ రావు, ప్రకాశ్, శివకాంత్,యువకులు,సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో జాయింట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్

**వాలీబాల్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన పీడీజి హనుమంత్ రెడ్డికి ఘన సన్మానం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో అధ్యక్షులు రోటేరియన్ పద్మ శ్రీనివాస్ నాయకత్వంలో జాయింట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ జరిగింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హోటల్ వంశీ ఇంటర్నేషనల్లో ఈ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఫాస్ట్ గవర్నర్ ఎన్. వి. హనుమంత్ రెడ్డి ఇటీవల జరిగిన ఫెడరేషన్ ఎన్నికల్లో ఆల్ ఇండియా వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైనందున జైంట్ బి వో డి లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 24 మంది రోటరీ సభ్యులు హాజరయ్యారు. ఇందులో భాగంగా గతంలో నిర్వహించిన స్పెల్స్, ఆత్మీయ సమ్మేళనం పై సమీక్ష జరిగింది. రాబోయే సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనను రోటేరియన్ సి ఏ రచిత్ కుమార్ ప్రవేశపెట్టారు. జూలై 6న జరగనున్న నూతన బృందం ఇన్స్టాలేషన్ కార్యక్రమంపై చర్చించారు. కొత్త సభ్యుల ప్రవేశంపై, క్లబ్ అభివృద్ధి దిశగా చేపట్టవలసిన కార్యక్రమాలపై మేధోమధనం జరిగింది. చివరిగా జాతీయ గీతంతో సమావేశం ముగిసింది. అనంతరం సభ్యులు అన్నీ అనౌపచారికంగా కలిసి మెలిసి ఫెలోషిప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో క్లబ్ కార్యదర్శి రాచకొండ గౌరిశంకర్, సభ్యులు, ఇన్కమింగ్ టీం సభ్యులు, స్పెషల్ ఇన్విటీస్ గా ఫాస్ట్ గవర్నర్ డిస్టిక్ 3150 హనుమంత్ రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా సభ్యులు రంజిత్ సింగ్ ఠాకూర్, తాటిపాముల సూర్య ప్రకాష్, నరసింహారావు, డాక్టర్ కుల్కర్ణి, సుజన్ రెడ్డి, బంగారు వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారుడు సుబ్బారావుకు శ్రద్ధాంజలి

**హాజరైన ప్రముఖ క్రీడా పోషకులు, క్రీడా సంఘాల ప్రతినిధులు**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఇటీవల మరణించిన జాతీయ కబడ్డీ క్రీడాకారుడు కీర్తిశేషులు సుబ్బారావుకు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడా పోషకులు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహములో జరిగిన సంస్మరణ సభ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ. లింగయ్య, కే. గంగాధర్ రెడ్డి, స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ కొట్టురు నరసయ్య, సాయగౌడ్, సీనియర్ జాతీయ కబడ్డీ క్రీడాకారులు మచ్చేందర్, అర్గుల్ నరసయ్య, ఎలేటి కిషన్ రెడ్డి, నర్సారెడ్డి, బోరిగం గంగారెడ్డి, జగన్మోహన్, ఫిజికల్ డైరెక్టర్ మోహన్, రాజ్ కుమార్, రాజేందర్, లింబారెడ్డి, కబడ్డీ కోచ్ ప్రశాంత్, సాయిలు, వినోద్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. వచ్చిన సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, శ్రేయోభిలాషులు సుబ్బారావు ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని వేడుకున్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ లో జిల్లాకు పతకాల పంట



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో నిజామాబాద్ జిల్లాకు పతకాల పంట పండింది. హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపించి పోటీలలో భాగంగా 4 గోల్డ్ మెడల్స్, 5 సిల్వర్ మెడల్స్ 11 బ్రాంజ్ మెడల్స్ తో మొత్తం 20 మెడల్స్ నిజామాబాద్ జిల్లా ఖాతాలో నమోదు చేశారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధుల చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా సంఘం అధ్యక్షుడు భక్తవత్సలం, ఉపాధ్యక్షులు రాజ్కుమార్ సుబేదార్, నర్సింగ్ రావు తదితరులు మెడల్స్ సాధించిన విజేతలను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీలాల్ లో పాల్గొన్న జిల్లా రెజ్లింగ్ బృందానికి దేవేందర్, సంతోషి, వినోద్, హిమబిందు కోచ్ కం మేనేజర్లుగా వ్యవహరించారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**కార్మిక సంఘాల జేఏసీ పిలుపు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జిల్లాలోని కార్మిక సంఘాల సమావేశం కోటగల్లి, ఎన్ ఆర్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు జీ. భూమయ్య మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని, కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన కార్పోరేట్ కంపెనీల అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం, కనీస పెన్షన్ 9వేల అమలు కోసం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎం. నరేందర్, ఏఐసిసిటీయూ జిల్లా అధ్యక్షుడు కాజా మొయినుద్దీన్, భూమేష్, ఆజాద్ పాల్గొన్నారు.

## లయన్స్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ చైర్మన్‌గా జిల్కార్ విజయానంద్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

లయన్స్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ చైర్మన్ గా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన జిల్కార్ విజయానంద్ నియమితులయ్యారు.ఆదివారం హైదరాబాద్ లో జరిగిన లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ 320డి ప్రిలిమినరీ క్యాబినెట్ సమావేశంలో 2025 - 26 గవర్నర్ లయన్ అమర్నాథ్ రావు ఈ సంవత్సరానికి యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమాల జిల్లా చైర్మన్ గా జిల్కార్ విజయానంద్ ను నియమించారు. ప్రస్తుతం జోన్ చైర్మన్ గా లయన్స్ క్లబ్ ఇందూర్ కు పూర్వాధ్యక్షులుగా విజయానంద్ వ్యవహరించారు. మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలను వివరించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహింపజేయాలని ఈ సందర్భంగా అమర్నాథ్ రావు యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ చైర్మెన్ విజయానంద్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ గవర్నర్ నరసింహరాజు, జిల్లా కోశాధికారి మర్రి ప్రవీణ్, జిల్లా కేబినెట్ అధికారులు డికొండ యాదగిరి, లక్ష్మీనారాయణ, కరిపే రవీందర్, రమేష్ కులకర్ణి పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
16-06-2025
3

## అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

స్వామి వారి కళ్యాణం అంటే లోక కళ్యాణం, స్వామి వారి కళ్యాణం చూస్తేనే సకల పాపాలూ పోతాయి, శ్రవణ నక్షత్రం సందర్భంగా ఇందూరు తిరుమల నర్సింగ్ పల్లి ఆలయంలో స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారి కల్యాణంలో పాల్గొంటే కన్యాదాన ఫలం వస్తుందని ఆచార్య సంపత్ కుమార స్వామి వారు అన్నారు. భక్తుల సౌజన్యంతో సామూహికంగా స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇక నుంచి ప్రతి నెల శ్రవణ నక్షత్రం రోజు తొమ్మిది జంటలకు అవకాశం ఇచ్చి వారితో స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తామని ఆలయ ప్రధాన ధర్మ కర్త నర్సింహా రెడ్డి తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో పరిసరాలు భక్తులతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో రోహిత్ కుమారాచార్య, నరాల సుధాకర్, విజయ్, అనిల్, నర్సారెడ్డి, పృథ్వీ,భాస్కర్,సాయిలు,నరేష్, మురళి పాల్గొన్నారు.

## జిల్లాకు రాష్ట్ర, జాతీయ అవార్డులు వరించేందుకు కృషి

### జిల్లా పాలనాధికారీ రాజీవ్ గాంధీ హనుమంతు
### ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సుమన్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ



జిల్లాకు రాష్ట్ర, జాతీయ అవార్డులు వరించేందుకు కృషి చేసిన జిల్లా పాలనాధికారీ రాజీవ్ గాంధీ హనుమంతు అని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు.జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వీడ్కోలు, నూతన జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి స్వాగత సుమాంజలి కార్యక్రమానికి టీఎన్జీవోస్ పక్షాన హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు 2023 ఫిబ్రవరిలో బదిలీపై వచ్చి అధికార, ఉద్యోగులతో మమేకమై అధికార యంత్రాంగాన్ని సమన్వపరుచుకొని, జిల్లా ప్రజలందరికి సంక్షేమ పథకాలు అతి చేరువయ్య విధంగా పాలను కొనసాగించి, పలు రాష్ట్ర, జాతీయ అవార్డులు, జిల్లాకు వరించుటకు కృషి చేసిన జిల్లా పాలనాధికారీ రాజీవ్ గాంధీ హనుమంతుకు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. జిల్లాలో ఉన్న 21/2 సంవత్సర కాలంలో అధికారుల, ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, జిల్లా ప్రజలకు అత్యున్నత సేవలందించినందుకు గాను ఎంప్లాయిస్ జేఏసీ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదే విధంగా నూతనంగా జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన వినయ్ కృష్ణారెడ్డిని ఎంప్లాయిస్ జేఏసీ పక్షాన సాదరంగా ఆహ్వానిస్తున్నామని, జిల్లా యంత్రాంగానికి అధికార ఉద్యోగ బృందం సంపూర్ణ మద్దతుతో విధి నిర్వహణలో విధులు నిర్వహించి జిల్లా ఖ్యాతిని పెంపొందించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం టీఎన్జీవోస్ పక్షాన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును శాలువాతో ఘనంగా సన్మానించి బొకే అందజేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లోక రామణ్ రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాణిక్యం, ప్రకాష్, మంజుల సంయుక్త కార్యదర్శులు జాఫర్ హుస్సేన్, పద్మ, ఇందిర, కోశాధికారి దినేష్ బాబు, అర్బన్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి ,ఆర్మూర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు శశికాంత్ రెడ్డి, విశాల్, భీమ్గల్ యూనిట్ అధ్యక్షులు సృజన్ కుమార్, ఎస్సారెస్పీ యూనిట్ అధ్యక్షుడు ప్రవీణ్ రాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు విజయలక్ష్మి, మంగమ్మ, శ్రీవేణి, పారిజాతం, గీతారెడ్డి, సునీల్, స్వామి, సలహాదారులు వనమాల సుధాకర్, అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై జిల్లా కలెక్టర్ కు ఘనంగా వీడ్కోలు పలికారు

## రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు ప్రారంభించనున్న సీఎం..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



రాష్ట్రంలోని 46 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేడు ఈ నెల16న సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించ నున్నారని మండల వ్యవసాయ అధికారి ని పద్మ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం దృష్ట్యా, రైతు వేదికల్లో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు కోరారు. ఈ మేరకు మాక్లూర్ మండల వ్యవసాయ అధికారి పి. పద్మ మాట్లాడుతూ.రైతులు తమ పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో వచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు.కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఇదే వేదికగా ఉంటుందని ఆమే పేర్కొన్నారు.ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చిన్నారులకు ఆశీర్వచనాలు..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన బైరు వెంకట్ వెంకట కుమార్, మౌనిక దంపతుల కుమారుడి పుట్టు వెంట్రుకలు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, వివిధ పార్టీల నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, ఆలస్యం బసవయ్య ,సిలువేరు సైదులు, ఏటుకూరి రవి,తోటకూరి వెంకట నరసయ్య, సామినేని బాబురావు,కాసాని బాల్ కుమార్ గౌడ్,కిలారి చంద్రయ్య, బైరు వెంకటేశ్వర్లు, నారగాని శ్రీను, బైరుఅప్పారావు, ముత్తినేని వెంకటేశ్వర్లు, కందిమల్ల రవి, అనగాని సైదులు, గురజాల జయ,బైరు రామ్మూర్తి, అనగాని శ్రీనివాసరావు, అనగానే రామారావు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా బిఆర్ఎస్ నాయకులు బైకని సైదులు జన్మదిన వేడుకలు

### పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,
### భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి క్యామ మల్లేష్.

టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బైకని సైదులు జన్మదినం సందర్భంగా హైదారాబాద్ లోని మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి క్యామ మల్లేష్ హాజరై మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి తో కలిసి బైకని సైదులు తో కేకు కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ సైదులు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలి అని నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నర్రి లింగస్వామి,జిల్లా నాయకులు గడ్డం మురళీధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్,మాజీ ఎంపీటీసీ సభ్యులు గడ్డం పెంటయ్య, సీనియర్ నాయకులు మంచాల బాలరాజు,గడ్డం ముత్యాలు,మంచాల రాజు, బిఆర్ఎస్ మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్,ఏర్పుల సాయి,చుక్క స్వామి,మంచాల శంకర్,లోడే ముత్యాలు,తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధన దిశగా కష్టపడితే ఫలితం దక్కుతుంది







### కొత్త పరిచయాలను ఉన్నతి కోసం వాడుకోవాలి
### చెడు పరిచయాలకు దూరంగా ఉండాలి,
### మత్తుపదార్థాలకు అలవాటు పడవద్దు
### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన దిశగా కష్టపడి ముందుకు సాగితే ఫలితం దక్కుతుందని, కృషితో నాస్తి దుర్భిక్షం అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాదించాలని నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు.ఎమ్మెస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ సి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ఫలితాలు సాదించిన తెలంగాణ లోని 11 జిల్లాల నుంచి వచ్చిన సుమారు 200ల మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఆదివారం నిజామాబాదు నగరంలోని బస్వా గార్డెన్స్ లో రూ. 10వేల చొప్పున ఎమ్మెస్సార్ సహాయత చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్యాతిధిగా హాజరై మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధనకు కష్టపడి ముందుకు సాగితే ఫలితం దక్కుతుందన్నారు. ఆర్థిక స్థితిగతుల మీద కాకుండా కష్టపడి చదివినందున ఈ రోజు ఎమ్మెస్సార్ ట్రస్టు పదివేల రూపాయల చొప్పున అందజేసిన చెక్కులకు తాము అర్హులమయ్యామనే విషయాన్ని విద్యార్థులు గుర్తెరగాలని ఆయన పేర్కొన్నారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం పై తరగతులకు వెళ్తున్న విద్యార్థులు కొత్త పరిచయాలను తమ ఉన్నతి కోసం వాడుకోవాలని సూచించారు. చెడు పరిచయాలకు దూరంగా ఉండాలని,కొత్త పరిచయాల క్రమంలో మత్తుపదార్థాలకు అలవాటు పడవద్దన్నారు. వ్యక్తిత్వ వికాసం కోసం కష్టపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఎం.సాంబశివా రెడ్డి, డైరెక్టర్లు ధనుష్ రెడ్డి,జి.రాజిరెడ్డి,వడ్డె శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త-ముదిగొండ

ముత్తారం సీతారామచంద్ర స్వామి ఆలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా వారి పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాళ్ళ నాగయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంజపల్లి బుచ్చయ్య,గుండపనేని శ్రీనివాస రావు,కమిటీ సభ్యులు, నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా చింతకాని మండలం కేంద్రంలో చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో అంబటి వెంకటేశ్వర్లు , మడిపల్లి భాస్కర్ గౌడ్, కొప్పుల గోవింద్ రావు, సట్టు వెంకటేశ్వర్లు, కన్నెబోయిన గోపి ,బందెల నాగార్జున, శ్రీనివాస రావు , మజీద్ , పాషా , రామకృష్ణ , ఓర్సు వీరభద్రం , చినప్ప , వంగూరు రమేష్, నారపోగు కొండలరావు, పర్సగాని సతీష్ ,కశిం , కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాలుగోన్నారు.



## మత్కేపల్లి - జగన్నాథపురం వరకు రూ. కోటి నిర్మించిన బీటీ రోడ్డు..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మత్కేపల్లి - జగన్నాథపురం వరకు కోటి రుపాయలతో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు పనులును పర్యవేక్షణ చేసిన పంచాయతీరాజ్ ఏఈరాంబాబు ,చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జోనల్ ఇంచార్జి బందెల నాగర్జున. రహదారి నిర్మాణం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా,వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు వేగవంతమైన మార్గం,చింతకాని కి తగ్గనున్న ప్రయాణ దూరం గ్రామాల మధ్య సంబంధాలు మెరుగుకానున్నాయి.

## రక్తదానం చేసిన కూరపాటి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్.



## తలసేమియా పిల్లలు కోసం రక్తదాన శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - ముదిగొండ





భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా రక్తదానం వల్లభి గ్రామంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిచ్చాల అన్వేష్ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా తలసేమియా పిల్లలు కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.యువజన కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేసి భట్టి విక్రమార్క పట్ల తమ అభిమానం చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలూరి భాస్కర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బిచ్చాల బిక్షం,ఏం చిమ్మసర్తి ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా రక్తదానం శిబిరం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం సంతోషదగ్గ విషయం అని,రాబోయే రోజులో మరిన్ని కార్యక్రమాలు ఇలానే చేయాలి అని ఆకాం క్షించారు. ప్రజలు ఆశీసులతో భట్టి విక్రమార్క మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ లు షేక్ గుడ్ సాహెబ్,పిల్లుట్ల రాఘవ, యడపల్లి భాస్కర్, ఎస్ సి సెల్ అధ్యక్షులు చేకూరి రామారావు,బీసీ సెల్ నాయకులు కాకర్ల మాధవరావు,గువ్వల సంగీతరావు,మాజీ సర్పంచ్ బిచ్చాల వెంకటేశ్వర్లు,కొత్తపల్లి కృష్ణ,నల్లగొండ పిచ్చయ్య,బోయినపల్లి చంటి,పొట్ల నరసింహరావు,కోయ ధనమూర్తి , కొండ రామకోటి, మరికంటి ధనమూర్తి , ఖనేటి వెంకటేశ్వర్లు ,పొట్ల భాస్కర్ ,కొండ సైదులు ,యువజన కాంగ్రెస్ నాయకులు సూరపల్లి అనిల్ , పరికపల్లి వినోద్ , దరిపల్లి వెంకటేష్ ,వంశీ,హరీష్, అభి, రాకేష్, గోపాలరావు, బాలాజీ, మురళి,గోపి,రాము, వెంకట్ ,నాగేంద్ర బాబు , అల్లాద్దీన్,ఉస్మాన్ , గోపి తదితరులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (16-06-2025)M_nelgiri main pages (13-02).qxd 6/16/2025 9:36 AM Page 4

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
16-06-2025


## సింగరేణిని కాపాడుకుంటేనే భవిష్యత్తు ..

**నూతన గనులకై వేలంలో పాల్గొనాలి**
**సింగరేణి కార్మికుల సొంతింటి కల సాకారానికి కృషి**
**రాష్ట్ర మైనింగ్, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**
**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థను కాపాడుకుంటేనే మనకు భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర మైనింగ్, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా పట్టణానికి విచ్చేసిన ఆయనను ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బి 1 క్వార్టర్ నందు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) ఆధ్వర్యంలో మంత్రి వివేక్ కు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ శ్రేణులు మంత్రి వివేక్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల సంక్షేమానికి దివంగనేత కాకా వెంకటస్వామి నిరంతరం తప్పించే వారిని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి అభివృద్ధికి పాటుపడలేదని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బొగ్గు గనుల వేలంలో పాల్గొనకుండా చేయడంతో సింగరేణికి కొత్తగా గనులు రాకుండా చేసిందని ఆరోపించారు. తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి పైనే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 100 కోట్ల రూపాయలతో చెన్నూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే సింగరేణి డిఎంఎఫ్టీ, సిఎస్ఆర్ నిధులతోనే అన్నారు. ఒరిస్సాలో నైని గనిని సింగరేణి యాజమాన్యం బహిరంగ వేలంలో పాల్గొని, దక్కించుకుందని, సింగరేణికి నూతన గనులు రావాలంటే వేలంలో పాల్గొనాలన్నారు. కేంద్రంలో ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలతో సింగరేణికి నష్టం జరుగుతుందని ఆరోపించారు. సింగరేణి నూతన గనులు వచ్చి, ఉత్పత్తి పెంచడంతో కొత్త ఉద్యోగులు సాధించాలన్నారు. అనంతరం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, సింగరేణి కార్మికులకు పెన్షన్ విధాన తీసుకొచ్చిన ఘనత కాకా వెంకటస్వామికి దక్కుతుందని, సింగరేణి ఉన్నంతకాలం ఆయనను కార్మికులు మర్చిపోరు అన్నారు. సింగరేణి కార్మికులకు ఆదాయపన్ను తగ్గించాలని రాష్ట్ర మంత్రి వివేక్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధుల కోసం ప్రత్యేక సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

వృద్ధుల కోసం ప్రత్యేక సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె తెలిపారు. ఆదివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో ప్రపంచ వృద్ధులపై వేధింపుల అవగాహన దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృద్ధులు సామాజికంగా ఒంటరిగా ఉండకుండా, వారి అవసరాలకు తగిన సంరక్షణను అందించడానికి సంరక్షణ కేంద్రాలు అవసరమని, ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తే వారికి అవసరమైన అన్ని సేవలు అందుతాయన్నారు. ప్రభుత్వం వృద్ధుల సంరక్షణ కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించలని కోరారు. ఈ కేంద్రాలు అన్ని ప్రాంతాలలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సమాజంలో స్వచ్ఛంద సంస్థలు,వ్యక్తులు సైతం వృద్ధుల సంరక్షణకు సహాయం చేయాలని సూచించారు. ఈ కేంద్రాల ఏర్పాటుతో వృద్ధులు గౌరవంగా, సంతోషంగా జీవించడానికి వీలవుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డోలు సారంగపాణి, సత్యనారాయణ, వెంకటి, శంకరాచారి, రాజు మహమ్మద్ లు పాల్గొన్నారు.



## మంత్రి వివేక్‌తో సమావేశమైన రామగుండం సిపి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాష్ట్ర మైనింగ్, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసంలో ఆదివారం రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ లు మంత్రి వివేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మంత్రి వివేక్ పుష్పగుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి వివేక్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, కమిషనరేట్ పరిధిలో అక్రమాలను ఉపేక్షించేది లేదని, అక్రమ దందాలకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని కొందరు పోలీసుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పద్ధతి మార్చుకోవాలని, చట్టం ముందు అందరు సమానమే అని గుర్తించుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన మంత్రి వివేక్ వెంకటస్వామి..

**కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన యువకుని వైద్య చికిత్సకు ఎల్ఓసి విడుదల చేసి, యువకుని ప్రాణాలు కాపాడి రాష్ట్ర మైనింగ్, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మానవత్వం చాటారు. పట్టణానికి చెందిన అఖిలేష్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, అత్యవసర చికిత్స అవసరమైన సందర్భంలో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి 1,80,000 రూపాయల ఎల్వోసీ విడుదల చేసి, యువకుని ప్రాణాలు కాపాడారు. మంత్రి చొరవతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అఖిలేష్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉండగా, ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మంత్రి వివేక్ నివాసంలో అఖిలేష్ కుటుంబ సభ్యులు మంత్రి వివేక్ ను కలిసి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ తో సమావేశమైన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఇటీవల రాష్ట్ర కార్మిక ఉపాధి గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో గల మంత్రి వివేక్ నివాసంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంత్రి వివేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా మంత్రి వివేక్ కు కలెక్టర్ కుమార్ దీపక్ పూల మొక్కను అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులపై వారు చర్చించారు.

## నిబంధనలు పాటించని స్కూల్ బస్సులను సీజ్ చేయాలి

**పాఠశాల యాజమాన్యాలపై కేసులు నమోదు చేయాలి**
**పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో నిబంధనలు పాటించని పాఠశాల బస్సులను సీజ్ చేసి, పాఠశాల యాజమాన్యం పై కేసులు నమోదు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్య క్షుడు డి శ్రీకాంత్ ఆదివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్య సంస్థల యజమాన్యాలు ఎలాంటి నిబంధనలు పాటించకుండా, ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా బస్సుల్లో సీట్లకు మించి విద్యార్థులను తరలిస్తున్నారని ఆరోపించారు. కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ఆటోలు, టాటా ఏసీ వాహనాలలో విద్యార్థులను తరలిస్తున్నారన్నారు. ఇటువంటి విద్యా సంస్థలపై సంబంధిత అధికారులు స్పందించి, తనిఖీలు నిర్వహించి, వాహనాలు సీజ్ చేయడంతో పాటు పాఠశాల యజమాన్యంపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థ ప్రతి బస్సులలో ప్రథమ చికిత్స కిట్, మందులను అందుబాటులో ఉంచాలని, ఫైర్ అలారం, మంటలు ఆర్పే పరికరాలు ఉండాలని, అత్యవసర సమయంలో పగలగొట్టి బయటికి వచ్చే విధంగా అద్దాలు ఉండాలన్నారు. కిటికీలకు ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి బస్సులో ఒక సహాయకుడిని నియమించాలని, బస్సుల్లో విద్యార్థులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు వాహన చోదకుడికి స్పష్టంగా కనిపించేలా కుంభాకార అద్దాలు అమర్చాలని, సీట్ల సామర్థ్యం మేరకే విద్యార్థులను తరలించాలని సూచించారు. ప్రతి బస్సు డ్రైవర్ కి ప్రతి మూడు నెలలకు ఒకసారి కంటి చూపు, రక్తపోటు పరీక్షలు నిర్వహించాలని, పాఠశాల బస్సులు పసుపు రంగులోనే ఉండాలని, ఇరువైపులా విద్యాసంస్థ పేరు, చిరునామా ఫోన్ నెంబర్ రాయాలని తెలిపారు. ఈ నిబంధనలు పాటించని విద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు. ఆర్టీవో అధికారులు స్పందించి, తనిఖీలు నిర్వహించాలని కోరారు.

## పుట్టపాక 2004-05 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పుట్టపాక గ్రామంలో 2004 - 2005 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చాలా గొప్పగా వారి యొక్క గురువుల్ని సత్కరించుకొని స్కూల్లో మొక్కలు నాటి ఆప్యాయంగా పలకరించుకొని వాళ్ళ అద్భుతమైన ఉపన్యాసాలు 2004 - 2005 బ్యాచ్ తన స్కూల్ డేస్ ని గుర్తు చేసుకున్నారు ఈరోజు. ఎంతో ఘనంగా అట్టహాసంగా ఈ కార్యక్రమం చేసుకున్నారు

## మెగా లోక్ అదాలత్‌లో 13వేల కేసులు పరిష్కారం..

**సైబర్ నేరాలలో బాధితులకు రూ.17 లక్షల రిఫండ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలతో మొత్తం 13,048 కేసులు పరిష్కరించబడ్డాయని, అదేవిధంగా 80 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులకు 17,66,294 రూపాయలు రిఫండ్ లభించిందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదివారం ప్రకటనలో తెలిపారు. శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్లో నమోదైన అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న ఐపిసి కేసులు 536 పరిష్కరించ బడ్డాయని, అదేవిధంగా విపత్తు నిర్వహణ కేసులు 1432, పెట్టి కేసులు 56, ఈ పెట్టి కేసులు 8568, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 2456 మొత్తం కేసులు 13048 పరిష్కరించబడ్డాయని వివరించారు. అదేవిధంగా సైబర్ నేరాలకు సంబంధించి కమీషనరేట్ పరిధిలో 78 కేసులలో బాధితులకు 13,08,684 రూపాయలు రిఫండ్ కాగా, సిసిపిఎస్, పోలీస్ స్టేషన్ రామగుండంలో నమోదైన రెండు కేసుల్లో బాధితులకు తిరిగి 4,57,610 రూపాయలు రిఫండ్ అయ్యాయని, మొత్తం సైబర్ నేరాలకు సంబంధించి బాధితులకు 17, 66,294 రూపాయలు రిఫండ్ అయ్యాయని తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి, రాజీ మార్గమే రాజా మార్గమని, లోక్ అదాలత్ తో సత్వర న్యాయం జరుగుతుందని, ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించడంతో లక్ష్యాన్ని మించి కేసులు పరిష్కరించబడ్డాయన్నారు. త్వరలో కోర్టు సిబ్బందికి ప్రతిరోజు మానిటర్ చేసిన అధికారులకు రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ, లోక్ అదాలత్ ను విజయవంతం చేయడానికి కృషిచేసిన రెండు జోన్ ల ప్రధాన న్యాయమూర్తులకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు శాంతి పద్ధతుల సమస్యలను పరిరక్షిస్తూ, అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను విజయవంతంగా పర్యవేక్షిస్తూ, లోక్ అదాలత్ విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## మూగబోయిన గని కార్మిక గొంతుక

**నిబద్ధత గల జర్నలిస్ట్ ఎండి మునీర్**
**ఏఐటియుసి ఆధ్వర్యంలో మునీర్ కు ఘన నివాళులు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




వార్తే ప్రజలు, ప్రజలే నా జీవితం అని భావించిన నిబద్ధత గల సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమ నేత ఎండి మునీర్ అని, ఆయన మరణంతో గని కార్మికుల గొంతుక మూగబోయిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో ఆదివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మునీర్ సంతాప సభ నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ శ్రేణులు ముందుగా మునీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, బొగ్గు పేల్లకు గొంతుక ఉంటే ముందు పిలిచే పేరు మునీర్ అని కొనియాడారు. సింగరేణిలో బొగ్గు గని కార్మికునిగా వారి కష్టాలు కన్నీళ్లు సమస్యలు పరిష్కరించేందుకు యాజమాన్యం నిరంకుశ విధానాలపై పోరాటాలు సైతం చేసిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడని తెలిపారు. అదేవిధంగా 1980 ఎమర్జెన్సీ కాలంలో మందమర్రిలో దొరల భూస్వాముల దౌర్జన్యాల వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేసిన ఉద్యమ నాయకుడు అని తెలిపారు. ప్రకృతికి విరుద్ధంగా బొగ్గు గనులలో పనిచేస్తూ, ప్రాణాలను పణంగా పెట్టి, నల్ల బంగారాన్ని వెలికి తీస్తున్న చీకటి సూర్యుల కన్నీటి కష్టాలను కడతెరిచేందుకు బండ కింద బ్రతుకులు అనే పేరిట పత్రికలో శీర్షికలు రచించారని గుర్తు చేశారు. కేకే 5 గనిలో కార్మికునిగా క్లర్కుగా రెండున్నర దశాబ్దాలు పనిచేశారని, ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రజలలో మమేకమై, ప్రజలే వార్తలుగా వార్తలే ప్రజలుగా జీవించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. స్వరాష్ట్ర సాధన కోసం సింగరేణి చీకటి సూర్యులు 35 రోజులు చేసిన సకల జనుల సమ్మె సింగరేణి జేఏసీ చైర్మన్ గా ఆయన చేసిన పోరాటం స్ఫూర్తి ఎందరికో ఆదర్శమని తెలిపారు. అదేవిధంగా సింగరేణి కార్మిక ఉద్యమాలతో పాటు ప్రజా పోరాటాలు సామాజిక చైతన్య ఉద్యమాలలో ఆయన చెరగని ముద్ర వేసిన కమ్యూనిస్టు యోధుడని కొనియాడారు. సింగరేణి ఉన్నంతకాలం ప్రతి కార్మికుడు ఆయన పేరు స్మరించుకుంటూనే ఉంటారని అన్నారు. ఆయన ఆశయ సాధన లక్ష్యంగా, అందరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 16-06-2025



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

**విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత**

**రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు కృషి**

**రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు, భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు రాష్ట్రంలో కొలువైన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు, భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం జిల్లాలోని మందమర్రి మండలం సండ్రోన్ పల్లి గ్రామంలోని కెఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మందమర్రి మండల తహశీల్దార్ సతీష్, మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో సంవత్సరానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సొంత ఇంటి స్థలం కలిగి ఉండి, అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఉచితంగా ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాలలో 15 వేల ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం 50 వేల ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇందిరమ్మ ఇండ్లను అర్హత గల నిరుపేద లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తలపెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలల నుండి 2500 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అర్హత గల అభ్యర్థులకు శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 419 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. రైతు భీమా పథకం క్రింద 6 మంది లబ్ధిదారుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. అనంతరం మండలంలోని సారంగపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంత్రి వివేక్‌కు ఘన సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రాష్ట్ర మైనింగ్, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తొలిసారిగా పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ఆదివారం పట్టణంలో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంత్రి వివేక్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, సభ్యులు జావిద్ పాషా, జావిద్ ఖాన్, వేముల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా నాయకపోడ్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభావంతుల సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/గాంధారి



కామారెడ్డి జిల్లా నాయకపోడ్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో SSC ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ప్రతిభను గుర్తించి మెచ్చిన సంఘం వారి భవిష్యత్ అభివృద్ధికి మద్దతు అందిస్తూ మెరిట్ సర్టిఫికేట్లు, బహుమతులు అందజేసింది. ఈ కార్యక్రమంలో నాయకపోడ్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు పెంటయ్య, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు తడ గారి సాయిలు, వెంకట్, బాలు, సంజీవులు, బాలరాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచి విద్యతో పాటు సమాజ సేవా భావన పెంపొందిం చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల విజయానికి దోహదపడి నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## వివెచ్పిఎస్ ఆధ్వర్యంలో మంత్రి వివేక్‌కు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రాష్ట్ర మైనింగ్, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి, తొలిసారి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఆయన నివాసంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి(విహెచ్పిఎస్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జాతీయ నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ, నాయకులు ఇందూరి రమేష్, దురిశెట్టి లక్ష్మణ్, షేక్ రావు, రాం శ్రీనివాస్, బానోతు సుశీల లు పాల్గొన్నారు.

## వలీమా వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కాసుల బాలరాజు, పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని మీనా గార్డెన్లో జరిగిన బాగ్బాన్ కమిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఫాజిల్ వలిమా వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఎజాస్, యండి. దావూద్, వహబ్, హకీమ్, రఫీఖ్, మన్సూర్, తదితరులు, పాల్గొన్నారు.

## కేటీ లాడ్జింగ్, బోర్డింగ్, బాంకెట్ హాల్‌ను ప్రారంభించిన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



బాన్సువాడ మునిసిపాలిటీ అభివృద్ధిశరవేగంగా జరుగుతున్నక్రమంలో ,పట్టణంలో ప్రజలకు కావలిసిన అవసరాలను గుర్తించి ,వ్యాపారస్తులకు, పర్యాటకులకు అనుగుణంగా,వారికి కావల్సిన సౌకర్యాల కల్పనకు గాను ,ప్రజల సౌకర్యార్థం మరో లాడ్జింగ్ అందుబాటులోకి వచ్చింది. దామరంచ గ్రామానికి చెందిన ఖాజా మియ్యా ( బాంబే వాలా) కే.టీ. లాడ్జింగ్ ను ఏర్పాటు చేసి ఆదివారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అథర్ పఠాన్ లాయర్ , దామరాంచ మాజీ సర్పంచ్ ,బీర్కూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయిని శంకర్, బీర్కూర్ మాజీ ఏం పీ పీ విజయ్ ప్రకాష్,కాంగ్రెస్ నాయకుడు లాడేగాం గంగాధర్, బీర్కూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కామారెడ్డి జిల్లా వీర శైవ లింగాయత్ జిల్లా అధ్యక్షులు బస్వారాజ్ పటేల్,నాగుల్ గామ శ్రీను సెట్,దామరాంఛ గ్రామ పెద్దలు,సహకార సంఘం అధ్యక్షులు,నిజామాబాద్ డీ సీ సీ బీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, నబీ సాబ్ , దూదు భాయ్,రబ్బానీ, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మహా చండీయాగంలో పాల్గొన్న ఉద్యమకారులు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూతెలంగాణఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాసరావు ,మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పి జ్యోతి రెడ్డి నేతృత్వంలో ఆదివారం నాడు కరీంనగర్ లో నిర్వహించిన మహా చండీయాగం కార్యక్రమానికి బాన్సువాడ నుండి టి యు ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉడుత గంగాధర్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు బయలు దేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో అజెండాగా పెట్టిన తెలంగాణ ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో ఉద్యమకారులు అనేక విధాలుగా పోరాటాలు చేసి తెలంగాణ సాధన కలను సహకారం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వివిధ రూపాలలో ఉద్యమాన్ని ఉద్రుక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిచందు, భాస్కర్, బాబా గౌడ్, కృష్ణ, శ్యామ్, భీమ నాయక్, సాయికుమార్, నాటి విద్యార్థి విభాగం నాయకులు గంగారం, యోగేష్, సాయిరాం, తదితరులు, పాల్గొన్నారు.

## శుభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎన్‌డిసిసిబి చైర్మన్ పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ పట్టణం రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్ లో ఇబ్రాహీం పెట్ గ్రామం కొద్దేవారం రాజిరెడ్డి మనువడు, మనవరాళ్ళ నూతన వస్త్రధారణ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆదివారం హాజరై చిన్నారులను ఆశీర్వదిoచి, శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి . ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులున్నారు.

## అంత్యక్రియలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ మండలం లాడేగావ్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్ పటేల్ తండ్రి దత్త్రాత్రి పటేల్ నిన్న మరణించారు. విషయం తెలు సుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదివారం లాడేగావ్ గ్రామానికి వెళ్లి అంత్య క్రియలలో పాల్గొని దత్త్రాత్రి పటేల్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన వెంట జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు, తదితరులున్నారు.

## బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో పిల్లలకు ఉచితంగా భగవద్గీత బోధన శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ




బాన్సువాడ అయ్యప్పస్వామి ఆలయంలో ప్రతి ఆదివారం నాడు చిన్నపిల్లలకు భగవద్గీత పారాయణం కార్యక్రమం జరుగుతుంది. అందులో భాగంగా కంకణాల పవిత్ర అమ్మ స్వామి ఆధ్వర్యంలో 15 మంది చిన్నపిల్లలకు భగవద్గీత పారాయణం కంఠస్థము చేపించడం జరిగింది. వారితోపాటు వారి మిత్రబృందం ప్రతినిధులు సైతం పాలు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం బెజుగం శంకర్ పెద్ద గురుస్వామిఆధ్వర్యంలోప్రారంభమై ఎంతో విజయవంతంగా కొనసాగుతుంది. మీరు సైతం మీ పిల్లలను పంపించి మన గ్రంథం భగవద్గీత పారాయణం లో మీ పిల్లలను సైతం పాలుపంచుకునే విధంగా ప్రయత్నం చేయండి అని చెప్పి కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, పిల్లలు, మాత స్వాములు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్

**148 ఓట్ల మెజారిటీతో భారీ విజయం**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





పట్టణ పద్మశాలి సంఘం మార్కెట్ ఏరియా అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్ విజయం సాధించారు. పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం పట్టణంలోని దీపక్ నగర్ పద్మశాలి భవనంలో నిర్వహించారు. ముందుగా కుల దైవం మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఎన్నికల ప్రక్రియ ప్రారంభించారు. ఓటింగ్ ప్రక్రియ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. పట్టణ అధ్యక్షుని బరిలో అడిచర్ల నాగేందర్, బత్తుల సతీష్, బత్తుల శ్రీనివాస్ లు పోటీలో ఉండగా, మొత్తం 470 ఓట్లకు గాను 392 ఓట్లు పోల్ కావడంతో పోలింగ్ శాతం 84 శాతంగా నమోదైంది. ఓటింగ్ ప్రక్రియ పూర్తైయిన అనంతరం కౌంటింగ్ ప్రక్రియ మొదలైంది. మొత్తం 392 ఓట్ల పోల్ కాగా అడిచర్ల నాగేందర్ కు 11 ఓట్లు, బత్తుల సతీష్ బాబుకు 114 ఓట్లు, బత్తుల శ్రీనివాస్ కు 262 ఓట్లు పోలయ్యాయి. దీంతో బత్తుల శ్రీనివాస్ తన సమీప అభ్యర్థి బత్తుల సతీష్ బాబు పై 148 ఓట్ల మెజార్టీతో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడిగా విజయం సాధించారు. రెండోసారి పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్ భారీ విజయం సాధించడంతో ఆయన అనుచరులు ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరిస్తూ, శుభాకాంక్షలు తెలుపుతూ, సంబరాలు నిర్వహిం చారు. ఈఎన్నికలకు పరిశీలకులుగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలగాని సుదర్శన్, రాష్ట్ర నాయకులు గాదాసు బాపు, రామకృష్ణాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు వనం సత్యనారాయణ, సిసిసి నస్పూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవసాని నాగరాజు, పట్టణ అడహాక్ కమిటీ సభ్యులు ఓ రాజశేఖర్, పుట్ట సదానందం, పిట్టల సుధాకర్, గోనే శ్రీనివాస్ లు వ్యవహరించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
16-06-2025
6

# అభిమాన నాయకుడికి అభినందనల వెల్లువ

**ఘనంగా రాంరెడ్డి జన్మదిన వేడుకలు**

**పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**

**అధికార, అనధికారుల అభినందనలు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త





చిన్నగూడూరు, మండల కేంద్రంలోని రావుల రాంరెడ్డి నివాస గృహంలో ఆదివారం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే,ఉప సభాపతి డాక్టర్ రామచంద్రనాయక్,మాజీ ఎమ్మెల్యే, ఎంపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం సురేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కెప్టెన్ లక్ష్మీకాంత్ రావు ,మాజీ ఎమ్మెల్యే సతీష్, డోర్నక ల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్,మాజి జిల్లా పరిషత్ ఛైర్మన్ మెరుగు సత్యనారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డిమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రావులకు అభినందనలు తెలియజేశారు. అభిమానులతో హోరెత్తిన రావుల నివాసం రాంరెడ్డి నివాస గృహంలో ఆయన తొంభై వ జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కత్తిరించిన డోర్నకల్ ఎమ్మెల్యే ఉప సభాపతి డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ ఈ సందర్భంగా రాంచందర్ నాయక్ మాట్లాడుతూ తాను జీవితాంతం ప్రజలతో మమేకమైన వారు రాంరెడ్డి అన్నారు. నిస్వార్థ సేవకునిగా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మహోన్నత మూర్తి రావుల రాంరెడ్డి అని అన్నారు. సదా ప్రజల సేవకై వారు చేసిన కార్యక్రమాలు గొప్పవని ఎమ్మెల్యే కీర్తించారు.వారి అడుగు జాడల్లో పయనిస్తున్న మనం వారు కార్యక్రమంలను విజయవంతం చేసేందుకు సిద్ధం అని పలికారు.రాబోయే యే ఎన్నికైన వారి విజయానికి కృషి ఉంటుందని అభిమానులు తెలిపారు. రాంరెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా అభిమానులు కార్యకర్తలు, జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించి వారి దీవెనలు అందుకున్నారు.తొర్రూరు డిఎస్పి, సీఐ, తదితరులు రావులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రావుల రాంరెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా అభిమానులకు, కార్యకర్తలకు, పార్టీ కార్యకర్తలకు, భోజనాలు ఏర్పాటు చేశారు.చరవాణి ద్వారా ప్రముఖుల విషేష్ రావుల రాంరెడ్డి జన్మదిన సందర్భంగా ప్రముఖులు ఆయనకు చరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు వారు తెలిపారు.

# లబానా గర్జన ఢిల్లీని కదిలిద్దాం! మన హక్కును సాధిద్దాం!

**ముప్పై ఏళ్ల పోరాటం... తరతరాల ఆకాంక్ష... ఇక ఢిల్లీలోనే తేల్చుకుందాం!**

**సంత్ మహారాజ్ అందరూ కలిసి మాతో ఢిల్లీకి రావాలని తాన్ సింగ్ నాయక్ పిలుపు..**

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



"మారో నంగరా, జాగో లబానా!" (నగారా మోగించు, లబానా మేలుకో!) అనే నినాదం ఇప్పుడు తెలంగాణ లబానా సమాజం నరనరాల్లో ప్రతిధ్వనిస్తోంది. మూడు దశాబ్దాలుగా రిజర్వేషన్ల కోసం చేస్తున్న అలుపెరుగని పోరాటాన్ని మరో మెట్టు ఎక్కించి, దేశ రాజధాని ఢిల్లీలో మన సత్తా చాటాలని లబానా సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ పిలుపునిచ్చారు.మహారాష్ట్రలోని నాందేడ్ గడ్డపై, గురుగోవింద్ సింగ్ మహారాజ్ 350వ సాల్ కా మహోత్సవ పవిత్ర వేదిక సాక్షిగా ఈ చారిత్రక పిలుపు వెలువడింది. ఈ కార్యక్రమానికి హాజరైన మహంత్ మహారాజ్‌లతో కలిసి నేరుగా ప్రధానమంత్రిని కలిసి మన గోడును వినిపిద్దామని తాన్ సింగ్ నాయక్ ప్రకటించారు.గత ప్రభుత్వాల హామీలు గాలిలో దీపాలు! వదిలేసారు."మన లబానా సమాజం రిజర్వేషన్ల కోసం 30 సంవత్సరాలుగా ఉద్యమిస్తూనే ఉన్నాము. దివంగత వై.ఎస్. రాజశేఖరరెడ్డి నుండి కేసీఆర్ ప్రభుత్వం వరకు అందరూ ప్రయత్నాలు చేశారు, కానీ ఫలితం శూన్యం. ఎన్నికల ముందు యల్లారెడ్డి సభలో, ఆనాడు పీసీసీ హోదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, షబ్బీర్ అలీ సాహెబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తానని మాటిచ్చారు. కానీ 18 నెలలు కావస్తున్నా, ఆ హామీలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి," అని తాన్ సింగ్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.గురువుల ఆశీస్సులతో ఢిల్లీ పోరుకు సిద్ధం! "మన పోరాటానికి ఇప్పుడు గురువుల ఆశీస్సులు తోడయ్యాయి. మహంత్ మహారాజ్‌లు మనతో కలిసి ఢిల్లీకి వస్తామన్నారు. 2017, 2023లో తెలంగాణ ప్రభుత్వం ఆమోదించి పంపిన మన మథుర లబానా, కయితీ లబానా రిజర్వేషన్ బిల్లు సంవత్సరాలుగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉంది. ఆ బిల్లును సాధించే వరకు విశ్రమించేది లేదు," అని ఆయన ఉద్ఘాటించారు.ఈ ధర్మయుద్ధంలో తమతో కలిసి రావాలని మహంత్ మహారాజ్‌లతో పాటు రమేశ్వర్ నాయక్, బాబు సింగ్ మహారాజ్, రాంసింగ్ మహారాజ్, సూరజ మహారాజ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు."చలో ఢిల్లీ!" నినాదంతో యావత్ లబానా సమాజాన్ని ఏకం చేసి, పెండింగ్ ఎస్.టి రిజర్వేషన్ బిల్లును సాధించి తీరుతామని సభాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ హరిదాస్ నాయక్, సర్పంచ్ బిషన్‌లాల్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు



# ముగిసిన సమ్మర్ క్రికెట్ ట్రోఫీ

**ఉత్తమ ప్లేయర్ గా స్థానిక ఎస్సై ఆంజనేయులు, దొల్లు ప్రదీప్, హరాలే సౌరభ్**




టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

వేసవి సందర్భంగా గాంధారి మండల కేంద్రంలో నిర్వహించిన సమ్మర్ క్రికెట్ ట్రోఫీ ఆదివారంతో ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఇట్టి టోర్నమెంట్ విజేతగా దొల్లు చరణ్ జట్టు,రన్నర్ గా అజయ్ బెల్లాయి జట్టు నిలిచాయి.ఈ టోర్నమెంట్ స్పాన్సర్ గా వ్యవహరించిన గాంధారి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూర్పు రాజులు గారికి నిర్వాహకులు, ఆటగాళ్లు ప్రత్యేక ధన్యవాదములు తెలిపి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తూర్పు రాజులు ,స్థానిక ఎస్సై అంజనేయులు , గురుకుల ప్రిన్సిపాల్ సురేష్ శిర్వి ,ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్ ,గాండ్ల లక్ష్మణ్ ,ఎస్కే హైమద్,గంగి రామకృష్ణ,గంగి సంతు,నితిన్ సిందే గురుకుల వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ ,పీఈటీ తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు.టోర్నీ ఆర్గనైజర్లు టీవీ రాజు,తూర్పు సందీప్,దత్తాద్రి గౌడ్,కళ్యాణ్ జాదవ్,వీబీ రమేష్,భీమ్ మంచిప్ప,లైన్ ప్రశాంత్,కామెల్లి రాకేష్ మరియు అన్ని జట్ల ఆటగాళ్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.టోర్నీ ఉత్తమ ఆటగాళ్లుగా దొల్లు ప్రదీప్,ఎస్సై ఆంజనేయులు,హరలే సౌరభ్ నిలిచారు.

# నేడు గాంధారి క్లస్టర్ రైతులకు రైతు నేస్తం కార్యక్రమం

**వ్యవసాయ అధికారి రాజా లింగం**

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి


తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ గాంధారి రైతు వేదిక నందు నూతనంగా రైతు నేస్తం కార్యక్రమం క్రింద వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ను మంజూరు చేయడం జరిగింది అని వ్యవసాయ అధికారి రాజలింగం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు నేరుగా వ్యవసాయానికి సంబందించిన సలహాలు సూచనలు ఇవ్వడానికి, ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించి వారి యొక్క సందేహాలు నివృత్తి చేసుకోవడానికి రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేశారాని తెలిపారు.కార్యక్రమం నేడు సోమవారం మధ్యాహ్నం 3.00గంటలకు లాంచనంగా గౌరవ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం రాజేంద్రనగర్ హైదరాబాద్ నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రారంభోత్సవము చేస్తారు అని ఆయన అన్నారు. తరువాత నుండి ప్రతీ మంగళవారం ఉదయం 10.00గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు రైతు నేస్తం అనే కార్యక్రమం ఉంటుంది. ఇందులో ప్రతీ వారం రైతులకు శాస్త్రవేత్తలతో లైవ్ ప్రోగ్రామ్ ఉంటుంది. ఈ అవకాశాన్ని రైతులు ప్రతీవారం హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.నేడు మధ్యాహ్నం 2:30 నిమిషాల వరకు గాంధారి గ్రామ రైతులతో పాటు మండలములోని తాజామాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, అభ్యుదయ రైతులు మరియు రైతు సోదర సోదరీమణులు అందరూ ఇట్టి ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమం కు హాజరు కావాలని, అందరూ సహకరించి ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయగలరని అయిన కోరారు.

# భూభారతి చట్టం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**నేడు దుర్గం, చేద్మల్ రెవెన్యూ సదస్సు..**

**తహసీల్దార్ రేణుక చౌహన్**

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



భూ సమస్యల పరిష్కారం కొరకు గాంధారి మండలంలోని దుర్గం, చేద్మల్ గ్రామాలలో సోమవారం రోజు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహన్ తెలిపారు.ఈ రెండు గ్రామాల సంబందించిన ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. భూ సమస్యలున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. ప్రజలందరూ మీకు ఏమైనా భూ సమస్యలున్న రైతులు,రెవెన్యూ సదస్సు అప్లికేషన్ ఫారంలో, భూ సమస్యల వివరాలను పొందుపరిచి వాటికి సంబంధించిన ఆధారాలు జిరాక్స్ పత్రాలను జత చేసి రెవెన్యూ అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిని సన్మానించిన సామాజిక కార్యకర్త అయ్యల సంతోష్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ని ఆదివారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సామాజిక కార్యకర్త అయ్యల సంతోష్, గంగాధర్ కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని అందుకు తమవంతు పూర్తి సహాయా సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నటరాజ్,బేగరి గంగాధర్, తదితరులు, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండల కేంద్రంలోని లక్ష్య గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం 1999 - 2000 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహానికి పూలమాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం లో మధుర అనుభూతులను పంచుకున్నారు.అప్పటి ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, ఖదీర్, లావణ్య లను శాలువా మెమొలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీకాంత్ మామిడాల, గర్దాస్ కిషోర్,మార సత్యనారాయణ,దుబ్బాక ఆశన్న,బాణాల మహేందర్,బిట్ల నరేందర్, కారంగుల నరేందర్,పి.కృష్ణ,వెంకట్,సంతోష్,పుష్పలత పి.రాధిక,నవత,స్రవంతి, రాధిక,సులోచన తదితరులు పాల్గొన్నారు.



# శుభకార్యంలో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రో సె ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుడాల నగేష్ మనుమడు నూతన వస్త్రధారణ మహోత్సవం గాంధారి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు హాజరై ఆశీర్వదించి, అభినందన లు, శుభాకాంక్షలు, తెలియజేశారు. అయిన వెంట బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఏ రవాల కృష్ణారెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు దేశానికి ఆర్థిక భరోసా

**రైతులకు లాభాల పంట**

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని వంద్రికల్ తండాలో ఆదివారం రోజు బస్సి నారాయణ అనే రైతు 15 ఎకరాల లలో ఆయిల్ ఫామ్ సాగు చెట్లను నాటడం జరిగింది అని అయినా తెలిపారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ చెట్ల సాగు రైతులకు స్థిరమైన ఆదాయాన్ని, దేశ ఆర్థిక వ్యవస్థకు మేలు చేసే ఒక ఒక ముఖ్యమైన వాణిజ్య పంట అనే ఆయన అన్నారు. అతి తక్కువ నిర్వహణ ఖర్చుతో ఎక్కువ కాలం పాటు అదిగదిగుబడి నిచ్చే ఈ పంట వల్ల అనేక లాభాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ ఫామ్ ఎకరానికి అత్యధిక నూనె దిగుబడిని ఇస్తుంది అని సుమారు 4 నుండి 5 టన్నుల పామ్ ఆయిల్ వస్తుందని ఆయన అన్నారు. ఒక్కసారి నాటిన మొక్క సుమారు మూడు నుంచి నాలుగు సంవత్సరాల నుండి ఫలసాయాన్ని ఇవ్వడం మొదలుపెట్టి 30 సంవత్సరాల వరకు నిరంతరాయంగా ఆదాయాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. సంవత్సరం పొడవునా గేలలు కోతకు వస్తుండటంతో రైతులకు నెలనెలా ఆదాయ అందుతుందని ఆయన తెలపడం జరిగింది.

# కాలువ మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ మండలం పెద్ద ఎడిగి గ్రామంలోని పెద్ద చెరువు ప్రధాన కాలువ మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదివారం పరిశీలించారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పెద్ద చెరువు కాలువ పూడిక , కంప చెట్లతో పడావు పడింది.దాదాపు 20 ఏళ్ల నుండి పడావుపడ్డ ఈ కాలువను పట్టించుకునే నాయకుడు లేక పంట పొలాలకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడ్డారు.తోట లక్ష్మీ కాంతారావు ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ఈ సమస్య తన దృష్టికి రావడంతో.వెంటనే కాలువ మరమ్మత్తు పనులు చేపట్టారు. అందులో భాగంగా కాలు వ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.పనులు పూర్తయితే చెరువు ఆయకట్టు కింద సుమారు 600 ఎకరాల దాకా పంట పొలాలు సస్యశ్యామలం అవుతాయి అని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

TIMES OF VARTHA (16-06-2025)M_nelgiri main pages (13-02).qxd 6/16/2025 9:36 AM Page 7

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
16-06-2025


# పచ్చిమట్ల సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

**భక్తుల సౌకర్యార్థం వీరవెల్లి కంఠమహేశ్వర స్వామి ఆలయానికి సీసీ రోడ్**

**రాజకీయాలకు ఆతీతంగా ప్రజల కోసం అభివృద్ధి పనులు చేపట్టుతా**

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం ఎక్కడ తమ సేవలు అవసరం ఉన్న తన సొంత నిధులతో అభివృద్ధి పరిచేందుకు సిద్ధంగా ఉన్నానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పశ్చిమ శివరాజ్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వీరవెల్లి గ్రామంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామిని ఆదివారం దర్శనం చేసుకున్నారు. రాజకీయాలకతీతంగా వీరవేవల్లి గ్రామస్తులు,గౌడ్ కులస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ శ్రీ కంఠమహేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు సిసి రోడ్లు లేక అవస్థల గురవుతున్నారని గత వారం ముందు కోరారు. వారి కోరిక మేరకు, గుడి ముందు భాగంలో 200 ఫీట్ల మేరకు సిసి రోడ్డు, గుడి ప్రాంగణంలో పూజారులకు, భక్తులకు అవసరమైన గదులను నిర్మించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, గోడ కులస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పశ్చిమట్ల శివరాజ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువా కప్పి సన్మానించారు.కేవలం వారం రోజు క్రితం ఇచ్చిన హామీ మేరకు పనులను పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో వీరవెల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కల్పనా శ్రీనివాసచారీ, చందుపట్ల మాజీ సర్పంచ్ వల్లందాస్ ఆదినారాయణ, బండసోమారం తాజా మాజీ సర్పంచ్ నానం పద్మ కృష్ణ, వీరవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ



అధ్యక్షులు రేగు శ్రీశైలం, మండల కార్యదర్శి సోకం రాజశేఖర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సర్దార్ శ్రీనివాస్, రేగు ముత్తయ్య మరియు వీరవెల్లి గ్రామ గౌడ సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించి నందుకు రమేష్ సీఎం కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ ని సీఎం అభినందించారు .పార్టీలో మరింత ఉన్నత స్థానానికి ఎదిగేందుకు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఇరువురి నేతలు చర్చించారు...

## జంక్షన్ ఏర్పాటులో మున్సిపల్ అధికారులు వైఫల్యం?



మొదటి పేజీ తరువాయి

బిఆర్ అంబేద్కర్ చౌరస్తా జంక్షన్ నిర్మాణం పట్టణ ప్రజల కలగా మారిందని వారంటున్నారు. భువనగిరి పట్టణ రహదారి నిర్మాణం రహదారుల సుందరీకరణ, జంక్షన్ ఏర్పాటు కోసం సిద్ధం చేసిన ప్రాజెక్ట్ రిపోర్ట్ మున్సిపల్ శాఖ అధికారుల వద్ద ఉన్నదా, పంచాయతీ రాజ్ శాఖ అధికారుల వద్ద ఉన్నదా, సమీకృత వ్యవసాయ శాఖ అధికారులు దగ్గర ఉన్నదా అన్న విషయం సుమారు సంవత్సరాలు గడిచిపోతున్న పట్టించుకునే అధికారులు కరువయ్యారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన సంఘం కన్వీనర్ బర్రె సుదర్శన్ ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని భువనగిరి పట్టణ ప్రధాన రహదారి మధ్ద ఫీట్ల వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టి, అక్రమణాలను తొలగించి, ప్రమాదాలు జరిగే చౌరస్తాలలో ట్రాఫిక్ పోలీసుల నియామకం జరిపి ప్రజలు ప్రాణాలను కాపాడడమే గాక గత రెండు సంవత్సరాలుగా మిగిలి ఉన్న రోడ్డ వెడల్పు కార్యక్రమాలు, ఫుట్పాత్ల నిర్మాణాలు, రెలింగ్, విద్యుత్ పాత స్తంభాల తొలగింపు,జూనియర్ కాలేజ్ గ్రౌండ్ సుందరీకరణ తదితర పనులు పూర్తి చేసి, భువనగిరి పట్టణానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని, ప్రమాదాల రహితంగా ట్రాఫిక్ పోలీసులను ప్రధాన క్రీడలలో నియమించాలని పట్టణ ప్రజలు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కోరుతున్నారు.

## రాందేవ్ హాస్పిటల్ డాక్టర్ కమలాకర్‌కు బిగ్గెస్ట్ డాక్టర్స్ అవార్డు ప్రదానం..

**హర్షం వ్యక్తం చేసిన ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు...**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



వైద్య రగంలో విశేష సేవలు అందిస్తున్న రాందేవ్ రావు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ రావు కు బిగ్గెస్ట్ డాక్టర్ అవార్డు - 25 లభించింది. ఈ అవార్డు ఫంక్షన్ హైటెక్స్ జరిగింది. డాక్టర్ కమలాకర్ రావు సారాధ్యంలో రాందేవ్ రావు హస్పిటల్ హాస్పిటల్ లో సేవలందిస్తున్న ఐదు విభాగాల డాక్టర్ల కు కూడా అవార్డులు లభించాయి. డాక్టర్ కమలాకర్ రావు 52 సంవత్సరాలుగా వైద్య సేవలు అందించడంతో పాటు గతంలో రక్షణ రంగంలో పనిచేశారు. డాక్టర్ కమలాకర్ కు బిగ్గెస్ట్ డాక్టర్స్ అవార్డు కు ఎంపిక కావడం పట్ల రామ్ దేవ్ రావు ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబుతోపాటు ఇతర డాక్టర్ల బృందం సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. రాందేవ్ రావ్ ఆసుపత్రిలో గైనకాలజీ విభాగంలో సేవలందిస్తున్న ప్రొఫెసర్ కే ఛాయాదేవి (గైనకాలజిస్ట్), డాక్టర్ రవికుమార్ సుంకర, డాక్టర్ రాజేష్ సుంకర, డాక్టర్ సూర్య కళ, డాక్టర్స్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాందేవ్ ఆసుపత్రి యాజమాన్యం తరపున మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి, ధనరావు డాక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేసినట్లు రాందేవ్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు తెలిపారు...

# జననేత భట్టి విక్రమార్క జన్మదిన వేడుక.. మెగా రక్తదాన శిబిరం

**రక్తదాన శిబిరంలో యువత మండల యువత,కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**ఆశ్రయ సేవా సొసైటీ సేవలు అభినందనీయం - పైడిపల్లి కిషోర్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




మండల కేంద్రం నందు యన్ఎస్ యుఐ,యువజన కాంగ్రెస్,మండల కాంగ్రెస్ కమిటీ సహకారంతో ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తలసేమియా చిన్నారుల కొరకు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతాడు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముందు ముందు మరిన్ని జన్మదిన వేడుకలను జరుపు కోవాలని, నిరంతర శ్రామికుడిగా ప్రజలకు తన సేవలను అందించాలని, అలాగే ఆశ్రయ సేవా సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. బోనకల్లు మండల కేంద్రంలో అనేక సార్లు రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ తలసేమియా చిన్నారులకు, గర్భిణి స్త్రీల కు, రోగుల కు అందించడం చాలా గొప్ప విషయం అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థ నిర్వాహకులు ఇరుగు నవీన్ ను తన మిత్ర బృందాన్ని అభినందిస్తూ, వారికి ఎల్లప్పుడు అండగా ఉంటానని , ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని,రక్త దానం చేసిన రక్త దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం సంస్థ అధ్యక్షుడు ఇరుగు నవీన్ మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన మండల కాంగ్రెస్ కమిటీ కి యువజన కాంగ్రెస్ యన్ ఎస్ యు ఐ కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం నాగేశ్వరరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు,యువ నాయకులు బీపీ నాయక్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ కుమార్,బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు,యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ భద్రూ నాయక్,బండి పవన్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జన ప్రియ కుమార్,మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు రాజేష్, మండల సేవాదళ్ అధ్యక్షుడు చింతేటి సురేష్,మండల కాంగ్రెస్ నాయకులు,ఇరుగు లెనిన్,జెట్టం పుల్లయ్య,వై హేమోను,మర్సకట్ల సంజీవరావు,నరసయ్య శాస్త్రి,బోనకల్ మండల యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు దారెల్లి రాకేష్,చొప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ సుబ్బారావు,తాటికుంట్ల గ్రామ అధ్యక్షులు తుళ్లూరు లక్ష్మీ నరసయ్య, తుళ్లూరురామయ్య, కమతం లక్ష్మయ్య, పాపినేనిరామకృష్ణ,పాపినేని చలపతిరావు, తుళ్లూరు వెంకటేశ్వర్లు,రామపురం గ్రామ అధ్యక్షుడు బంధం వెంక టేశ్వర్లు,ఆత్మా కమిటీ మెంబర్ నల్లమోతూ సత్యనారాయణ, సంస్థ అధ్యక్షుడు ఇరుగు నవీన్, సెక్రెటరీ జనరల్ తగరం రమేష్,హెమోను,సభ్యులు తమ్మారపు మదన్, కొత్తపల్లి వినోద్, అమృత్ అన్ని గ్రామ శాఖ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మందులపు సాయిబాబా చౌదరి పుట్టినరోజు వేడుకలు..

**శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి విలేకరులు...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి సర్దార్ పటేల్ నగర్, కె పి హెచ్ బి కాలనీ లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మందులపు సాయిబాబా చౌదరి పుట్టినరోజు వేడుకలు వారి నివాసం నందు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, రాజకీయ నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి విలేకరులు తెల్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్, రంజిత్, బుల్లెట్ రవి, ఈప్ప రాకేష్, మహేష్, మారుతి సాగర్, శ్యామ్ సుందర్ శ్రీనివాస్, అనిల్ కుమార్, నూతల పాటి శ్రీనివాస్, సతీష్ నాయుడు, హరి కుమార్, కళ్యాణ్, శంకర్, కోటేశ్వర్, ఆనందరావు, లక్ష్మి, నాగమణి, తదితరులు పాల్గొని శాలువతో సత్కరించి, పూల మాలలు వేసి, పూల మొక్కలను అందించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి జన్మదిన వేడుకలు..

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కృష్ణా రావు..**

టైమ్స్ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్‌బి డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి జన్మదిన వేడుకలు, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నియోజవర్గ కార్పొరేట ర్లు ముఖ్య నాయకులు, బిఆర్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా, రాజేష్,తదితరులు పాల్గొన్నారు...

**రాందేవ్ ఆసుపత్రి, ఆదరణ ఫౌండేషన్ సంయుక్తంగా**

## చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం..

**విశేష ఆదరణతో హర్షం వ్యక్తం చేసిన పిల్లల తల్లిదండ్రులు..**

**వైద్య శిబిరానికి సహకరించినందుకు ఆదరణ ఫౌండేషన్ వారికీ కృతజ్ఞతలు..ఆసుపత్రి సిఈఓ యోబు..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



సమాజానికి నిస్వార్థంగా సేవలు అందించడంలో రాందేవ్ ఆస్పత్రి ముందుంటుందని రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు అన్నారు. ఆదన ఆదరణ ఫౌండేషన్ (స్వచ్ఛంద సంస్థ) సహకారంతో రాందేవ్ ఆసుపత్రిలో ఒకటి నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని రాందేవ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, డాక్టర్ లక్ష్మీ కమలాకర్ లో అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు జనరల్ స్క్రీనింగ్, ఐ చెకప్, ఇతర వ్యాధులను గుర్తించడానికి రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యోబు మాట్లాడుతూ చిరుప్రాయంలోనే పిల్లలకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండడానికి వైద్య శిబిరంలో పలు పరీక్షలు నిర్వహించి పిల్లలకు రోగాల పట్ల అప్రమత్తత ఉండడానికి డాక్టర్లచే పలు సూచనలు చేయించడం జరిగిందన్నారు. పిల్లల వైద్య శిబిరానికి ఆదరణ ఫౌండేషన్ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అరగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ రాందేవ్ ఆస్పత్రి వైద్యరంగంలో అందిస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో రాందేవ్ హాస్పటల్ డాక్టర్ సునీత, డాటర్ శృతి, డాక్టర్ మణి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సుమిత్ర, కల్పన మంతెన, లీలా సృజన లు వైద్య సేవలందించారు. కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ కోశాధికారి భాను వర కుమార్, ప్రధాన కార్యదర్శి పి మేరీ జోన్స్, ఎ. అనిషా, ఎ. సన్నీ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (16-06-2025)M_nelgiri main pages (13-02).qxd 6/16/2025 9:36 AM Page 8

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# విద్యార్థులను బలి చేసేందుకు కవిత కుట్రలు

**నాడు తండ్రి...నేడు కూతురు విధ్యార్థులే కేంద్రంగా రాజకీయాలు**

**అధికారంలో ఉన్న పదేళ్లు విధ్యార్థులు గుర్తు రాలేదా..?**

**అధికారంలో ఉన్నప్పుడు బీసీల ఊసేత్తని మీరా రిజర్వేషన్ల గురించి మాట్లాడేది..?**

**కనీసం విధ్యార్థుల పై ఉన్న ఉధ్యమ కేసులైన ఎత్తి వేశారా..?**

**రాజకీయ పబ్బం గడుపు కోవడానికి కవిత నీతిమాలిన రాజకీయాలు**

**ఏనాటికైనా బీసీ రిజర్వేషన్లు తెచ్చేది... ఇచ్చేది కాంగ్రెస్సే**

**కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే వంద శాతం అమలు జరగాల్సిందే...!**

**ప్రజల నుండి కాంగ్రెస్ ను దూరం చేయాలని ఎన్ని కుట్రలు చేసిన కల్వకుంట్ల కుటుంబానికి భంగపాటు తప్పదు**

**యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**



వర్ధన్నపేట,జూన్15,టైమ్స్ ఆఫ్ వార్త: అధికారంలో ఉన్న పదేళ్లు ఎనాడు విధ్యార్థుల, ఉధ్యమకారుల ఊసెత్తని కల్వకుంట్ల కుటుంబానికి అధికార మత్తు దిగాక ... తిరిగి రాష్ట్రంలో ప్రజల మధ్య తమను తాము కాపాడుకునేందుకు రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ప్రజలను పావులుగా వాడుకునే కుట్రలకు కల్వకుంట్ల కుటుంబం ప్రయత్నాలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం యాకాంతం ఒక పత్రికా ప్రకటనలో భాగంగా మాట్లాడుతూ... యావత్తు రాష్ట్ర ప్రజలు కల్వకుంట్ల కుటుంబాన్ని వారి పాలన తీరును అత్యంత హేయమైన అంశంగా పరిగణిస్తున్న తరుణంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ... కల్వకుంట్ల కుటుంబ ఆడ కూతురును ముందు పెట్టి నీచ రాజకీయాలకు పాల్పడే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏనాడు గర్తు రాని కనీసం వారిని చూడడానికే ఇష్టపడని బిఆర్ఎస్ పాలకులు, నాయకులు, కల్వకుంట్ల కుటుంబ సభ్యులకు నేడు హటాత్తుగా విధ్యార్థులు గుర్తుకు రావడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కనీసం ఉధ్యమ సమయంలో కేసుల పాల్లైన విధ్యార్థులకు వాటి నుండి శాశ్వత పరిష్కారం చూపని వారే ఈ రోజు మళ్లి విధ్యార్థులను ఉధ్యమాలకు సిద్ధం కావాలని ప్రకటనలు చేయడం సిగ్గు చేటన్నారు. మీ రాజకీయ పబ్బం గడపుకోవడానికి విధ్యార్థులను పావులుగా వాడుకోవాలని చూస్తే సహించేది లేదని యాకాంతం హెచ్చరించారు. నాడు నకిలీ పెట్రోల్ బాటిల్తో నాటకాలు ప్రారంభించి విధ్యార్థుల జీవితాలను పణంగా పెట్టి రాజకీయంగా ఒక్కో మెట్టు ఎక్కుతూ బహుజన బిడ్డల ప్రాణాలు బలి తీసుకున్న కల్వకుంట్ల కుటుంబం కనీసం వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం కూడా రాష్ట్ర ప్రజలకు కల్పించకుండా నియంత పాలనను చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోయి ఉంటారని అనుకుంటున్నారని కాని అదంతా వడ్డీతో సహా తిరిగే చెల్లించే రోజులు ఇంకా ముందు ఉన్నాయని గుర్తుపెట్టుకోవాలని యాకాంతం అన్నారు. అధికారం పోయిన నాటి నుండి మతులు కోల్పోయిన కల్వకుంట్ల కుటుంబానికి నేడు కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాల్కెన బీసీల లెక్కలు తేల్చి సమాజంలో బీసీ వర్గాలకు వారికి న్యాయంగా రావాల్సిన వాటాలను అందిస్తున్న క్రమంలో చూసి జీర్ణించుకోలేక ఉద్యమమంటూ మరో కొత్త నాటకానికి తెరతీశారని మండిపడ్డారు. ప్రతి రోజు లేచింది మొదలు బీసీలు, బీసీలు అంటున్న ఎమ్మెల్సీ కవిత నీకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా బిఆర్ఎస్ పాలనలో ఎంతమంది బీసీ బిడ్డలకు మంత్రివర్గంలో చోటిచ్చారో బహిరంగంగా ప్రకటించే దమ్ముందా..? అని ప్రశ్నించారు. కనీసం మీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ నోట బీసీల రాజకీయ ఎదుగుదల గురించి మాట్లాడడానికే ఇష్టపడని వ్యక్తి నాయకత్వంలో పని చేస్తున్న మీ కుటుంబ వ్యక్తులు మాట్లాడే మాటలకు రాష్ట్రంలో విలువ లేదనే విషయాన్ని ఇప్పటికైనా గుర్తించి సంయమనంతో ఉంటే మంచిదని లేదంటే రాష్ట్రంలో మీరు కోరుకుంటున్న అదే విధ్యార్థులు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. స్థానిక ఎన్నికలు రిజర్వేషన్లు తేల్చకుండా జరపొద్దని చౌకబారు ప్రకటనలు చేసి ప్రజల్లో నిలవాలని తహతహలాడుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు కాంగ్రెస్ నిఖిర్సైన కార్యకర్తల తరపున ఒకే ఒక్క సవాల్ విసురుతున్నాం... మీకు నిజంగా దమ్ముంటే ... బీఆర్ఎస్ పార్టీకి బీసీ ప్రజల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. దాంతో పాటు రానున్న స్థానిక ఎన్నికల్లో 42 శాతం సీట్లు బీసీ వర్గాల ప్రజలకు ఇచ్చి చూపించాలని యాకాంతం సవాల్ చేశారు. పనికి రాని ప్రకటలను పరిమితం కాకుండా తక్షణమే బిఆర్ఎస్ పార్టీలో ఈ అంశంపై చర్చించి ప్రజలకు మీ నిర్ణయం బహిరంగంగా ప్రకటించాలని లేదంటే మీరు ఎంచుకున్న నకిలీ పోరాటమే మిమ్మల్ని రాజకీయంగా సమాధి చేయడం ఖాయమని యాకాంతం హెచ్చరించారు.

## నేడు సచివాలయంలో మంత్రివర్గం భేటీ..

**మొదటి పేజీ తరువాయి**

మంత్రులతో సీఎం సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. రైతులతో సీఎం ముఖాముఖి : సీఎం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి రైతు నేస్తం కార్యక్రమం కింద వివిధ జిల్లాల రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. ప్రతి మంగళవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి రైతు నేస్తం కింద రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ను నిర్వహించనున్నారు. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు, సూచనలు అందించి సందేహాలను నివృత్తి చేయనున్నారు. సీఎం పాల్గొనే ముఖాముఖి కార్యక్రమం 16న మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 1500 రైతు వేదికల్లో ఇది ప్రత్యక్ష ప్రసారం కానుంది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉన్నతస్థాయి సమీక్ష, కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన ఆదేశించారు. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందుతుంది. ఈ మొత్తం ఖరీఫ్, రబీ సీజన్లకు గాను ఒక్కో విడతలో రూ.6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయబడుతుంది. అయితే తాజాగా వర్షాకాల పంటలు ప్రారంభం కావడంతో మరోసారి రైతు భరోసా నిధులు ప్రజల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. అయితే ప్రస్తుతం దీనిపైనే ఫోకస్ పెట్టింది. త్వరలోనే ప్రజల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసేందుకు కసరత్తు చేస్తోంది.

## రామాపురంలో వికసిత్ సంకల్ప సభ



టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిధిలోని రామాపురం గ్రామంలో బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి గా మండల ఇంచార్జి రామిశెట్టి నాగేశ్వరావు వికసిత్ సంకల్ప సభ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారం వచ్చిన 11 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా వికసిత భారత్ సంకల్ప సభ నిర్వహించటం జరుగుతుంది పార్టీ ఆధ్వర్యంలో మోడీ పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది, వికసిత్ భారత యొక్క అమృతకాలం సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, పేదలకు సేవ, అనుగారిన వర్గాలకు గౌరవం, రైతు సంక్షేమం, నారీశక్తికి కొత్త ఉత్తేజం, మధ్యతరగతి జీవన సులభతరం, భారత అమృత తరం సాధికారిక, అందరికీ అందుబాటులో ఆరోగ్యం, దేశం దేశభద్ధతికి తొలి ప్రాధాన్యత, సులభమైన వ్యాపారం మౌలిక సదుపాయాల అభివృద్ధి మార్గం, యోగాడే , తదితర అంశాల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి యువమోర్చా మండల అధ్యక్షుడు కాలసాని పరుశురాం ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు మరీదు పరశురాముడు, సీనియర్ మండల నాయకులు రామకృష్ణ ,బోయినపల్లి గోపాల్, రంగయ్య శాస్త్రి, దొంతు రాధాకృష్ణ, బల్లె పోగు నరేష్ బెజవాడ నాగరాజు, డివి రామారావు, మరీదు రామారావు, రామాపురం గ్రామ నాయకులు అచ్యుతరావు, మేకల శ్రీను, కాశి బోయిన శ్రీను, గార్లపాటి దాసు, కాశిపోయిన గోపి, కొమ్మినేని నాగరాజు, కాశి బోయిన అనూష ,గద్దల లక్ష్మి, గుడుపుడి అజయ్, తదితరులు పాల్గొన్నారు

## కాటమయ్యకు మొక్కులు తీర్చుకున్న గౌడ సంఘం సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



ఆళ్లపాడు గ్రామంలోని కాటమయ్యకు ఘనంగా మొక్కులు తీర్చుకోవడం జరిగింది,ఆళ్లపాడు గ్రామానికి చెందిన గీత కార్మిక గౌడ కులస్తులు అంతా కలిసి కులదైవమైన కాటమయ్యకు ఆదివారం మొక్కులు చెల్లించి,గ్రామంలోని గీత కార్మికులంతా ఒకచోటకు చేరి తలా కొంచెం ప్రతి గడప నుంచి కొద్దికొద్దిగా బియ్యం సేకరించి తద్వారా కాటమయ్య దేవుడికి నైవేద్యం సమర్పించి కాటమయ్య పూజలు ప్రారంభించారు, అనంతరం ఏటపోతులు కాటమయ్యకు, ముత్యాలమ్మ తల్లికి గ్రామంలో ఉన్న ఇతర దేవత మూర్తులు అందరికీ కూడా ప్రత్యేక భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి సుఖ సంతోషాలతో పాడి పంటలతో గ్రామమంతా ఐక్యంగా ఉండాలని గౌడ కులస్తులు కాటమయ్య దేవుడిని వేడుకున్నారు,ఈ కార్యక్రమములో మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు,ఆళ్లపాడు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మరీదు వీరబాబు,గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ కందుల సత్యం,మరీద్ వేణు, బండి ఉపేందర్,పశు పతి,మంద రామారావు,మరీదు వెంకటేశ్వర్లు కందుల వెంకయ్య గీత కార్మిక సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నూకాంబిక అమ్మవారి జాతర, ఘటాల ఊరేగింపు మహోత్సవం...

**పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి, సీఐ నర్సింహ, వెంకటేష్ గౌడ్..**



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో గల శ్రీ ఎర్రపోచమ్మ ఆలయం ప్రాంగణం నుండి చిత్తారమ్మ ఆలయం వరకు, గౌరి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి జాతర సారె, ఘటాల ఊరేగింపు మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ గౌరి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి జాతర సారె, ఘటాల ఊరేగింపు మహోత్సవం ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,శ్రీ శ్రీ శ్రీ ఎర్రపోచమ్మ ఆలయం ప్రాంగణం నుండి చిత్తారమ్మ ఆలయం వరకు ఊరేగింపు గా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకునేందుకు వీలుగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరుగుతుంది. ఈ చక్కటి సదవకాశం ను సద్విని యోగం చేసుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారు అని, బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకునేల అన్ని ఏర్పాట్లు, మౌళిక వసతులు ప్రభుత్వం కలిపిస్తుందని, పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకల సందర్భంగా ఆయనను కలిసి శభాకాంక్షలు తెలిపిన భద్రాచలం, అశ్వరావుపేట,జై బాబు, జై భీమ్, జైసంవిధాన్, భద్రాచలం, కొత్తగూడెం జిల్లాల కోఆర్డినేటర్, కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ తదితరులు

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి

## భట్టి విక్రమార్కని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సోషల్ మీడియా టీమ్



టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక ఇంధన శాఖ మంత్రి,మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా బోనకల్ మండలం కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేగల వేలాద్రి,మండల ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ బడే,జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ జానీ పాషా, కొత్తపల్లి రాజేష్ లు ఆదివారం ప్రగతిభవన్లో మల్లు భట్టి విక్రమార్కను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.దేవుడు మీకు మంచి ఆరోగ్యం,సంతోషం, దీరాయుషు ఇవ్వాలని మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని,ప్రజా సేవలో సుదీర్ఘ కాలం ఉండాలని" ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు.

## భట్టి విక్రమార్కని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్ కే బడే



టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక ఇంధన శాఖ మంత్రి,మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా బోనకల్ మండల మైనార్టీ నాయకులు ఎస్ కే బడే ఆదివారం హైదరాబాద్ ప్రగతి భవన్ లో మల్లు భట్టి విక్రమార్కను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.దేవుడు మీకు మంచి ఆరోగ్యం,సంతోషం, దీరాయుషు ఇవ్వాలని మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని,ప్రజా సేవలో సుదీర్ఘ కాలం ఉండాలని" ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## నేడు రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్

**రైతుల సమస్యలపై సి.ఎం. ప్రసంగం**

**వర్ధన్నపేట వ్యవసాయ అధికారి విజయ్ కుమార్**



వర్ధన్నపేట,జూన్15,టైమ్స్ ఆఫ్ వార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 3:00 గంటలకు జరగనుందని వర్ధన్నపేట మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని, రాష్ట్రంలోని రైతులను ఉద్దేశించి ప్రసంగించ నున్నారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, కట్ర్యాల రైతు వేదికలలో కొత్తగా అమర్చిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభిస్తారు. అనంతరం రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడతారని తెలిపారు. ఇప్పటికే ప్రారంభించబడిన వర్ధన్నపేట రైతు వేదిక నుండి దమ్మన్నపేట, ల్యాభర్తి, వర్ధన్నపేట క్లస్టర్లకు చెందిన రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనవచ్చు. అదే విధంగా, నల్లబెల్లి క్లస్టర్కు చెందిన రైతులు ఇల్లంద రైతు వేదికలో హాజరై ఈ కార్యక్రమాన్ని వీక్షించవచ్చు. కావున వర్ధన్నపేట మండలానికి చెందిన రైతులు ఈ కార్యక్రమానికి హాజరై, ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రత్యక్షంగా వినే అవకాశాన్ని వినియోగించుకోవాలనీ విజయ్ కుమార్ తెలిపారు.

## సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి...

**వర్ధన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తూళ్ళ కుమారస్వామి**



వర్ధన్నపేట,జూన్15, టైమ్స్ ఆఫ్ వార్త: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అడుగుతూ ప్రశ్నిస్తూ... ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఫార్ములా ఈ కారు రేస్ కేసులో మరోసారి ఏసీబీ నోటిసులు ఇవ్వడం చాలా దుర్మార్గమని వర్ధన్నపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మరల్చడం కోసం డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టే విధంగా అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఎంతో అద్భుతంగా హైదరాబాద్ నగరంలో ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహించడం జరిగిం దని, కానీ రేవంత్ రెడ్డి సర్కార్ కక్ష సాధింపు చర్యలు చేపడుతూ ఏదోరకంగా కేటీఆర్ ను కేసులో ఇరికించాలని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నాడని, ఇలాంటి బెదిరింపు ధోరనులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. అభివృద్ధి చేసింది ఎవరో అవినీతి చేస్తున్నది ఎవరో తప్పకుండా వాస్తవాలు త్వరలో బయటకి వస్తాయని తూళ్ళ కుమారస్వామి అన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999